జానకి, రామ్మూర్తులది ప్రేమ వివాహం. కాలేజీలో చదువుకునే రోజుల్లోనే ఘాటుగా, నీటుగా ప్రేమించి, పెళ్ళి చేసుకున్నారు. ఇద్దరికీ పెద్ద పట్టుబట్టాల్సిన అవసరం లేకపోయింది.

కులాలు, గోత్రాలు, జాతకాలు సరిపోకపోవటం రామ్మూర్తి తల్లి పార్వతమ్మ పెద్ద అభ్యంతరం చెప్పలేదు. ఉన్నకాస్త చిన్న అభ్యంతరాలను కట్న కానుకలు శాంతింపచేశాయి.

రామ్మూర్తి కాస్తో కూస్తో ఆస్తి వుండి వొక్కడే కొడుకు కావడంవల్ల, ముసలి తల్లి తప్ప యింకే బాదరబందీ లేకపోవటం వల్లా జానకి తండ్రి సాంబమూర్తి కూడా వారి పెళ్ళికి అభ్యంతరం లేకపోయింది.

అంతే. సింపుల్‌గా పెళ్ళయిపోయింది.

చదువయిన తర్వాత సాంబమూర్తే రామ్మూర్తికి ఒక బ్యాంకులో ఉద్యోగం యిప్పించాడు.

కొత్త కాపురంలో రెండేళ్ళు రివ్వున దొర్లిపోయాయి.

అనుకోకుండా రామ్మూర్తికి హైదరాబాద్ ట్రాన్స్‌ఫర్ అయింది. ఉన్న వూరు వదలాల్సివచ్చినందుకు జానకి ముందు కాస్త గునిసినా తర్వాత సర్దుకుంది.

హైదరాబాద్‌లో బ్యాంకుకు దగ్గరగా, నాలుగంతస్థుల మేడలో ఓ చిన్న ఫ్లాట్ తీసుకున్నాడు రామ్మూర్తి.

అధునాతనంగా వున్న తమ యింటిని, ఆ సిటీ వాతావరణాన్ని చూచి అత్తాకోడళ్ళు, తెగ సంబరపడిపోయారు. ఇల్లు సర్దుకోవటంలో వో నెల రోజులు గడిచిపోయాయి. తర్వాత రామ్మూర్తికి కష్టాలు మొదలయ్యాయి!

ఆ బిల్డింగ్‌లో ఎక్కువ మంది నార్త్ యిండియన్స్ కాపురముంటున్నారు. వాళ్ళు వేసుకునే నైట్‌గౌనులూ, పంజాబీ డ్రస్‌లూ, స్లీవ్‌లెస్ బ్లవుజులూ తెగ నచ్చాయి జానకికి.

అత్తగారికి నచ్చవని తెలుసు.

అయినా భర్తను కాకా పట్టి పట్టి, రెండు నైట్ గౌనులూ, రెండు పంజాబీ డ్రస్‌లూ కొనుక్కుంది.

ఒక రోజు సాయంత్రం భర్తతో, అతని స్నేహితుని యింటికి పోవటానికి రెండు జడలూ, పంజాబీ డ్రస్సూ వేసుకొని తయారయింది.

ఆ డ్రస్‌లో హిందీ సినిమా తారలా కనిపించింది జానకి రామ్మూర్తి కంటికి.

కానీ మనసులో యెంతో గుబులుగా వుంది తల్లి యేమంటుందోనని.

అనుకున్నది కాస్తా అయింది.

జానకిని చూట్టంతోటే పార్వతమ్మ మొహం ఎర్రబడింది. విసవిసా కొడుకు దగ్గరకెళ్ళి అడిగింది. "ఏమిట్రా యిది? ఏమిటి

జీవరాంధ్రచిత్రములో

లక్ష్మీ మల్లాది

ఆ అమ్మాయి షోకులు? నీకు తెలిసే వూరుకున్నావా? నీవే కొనిచ్చావా? పట్నాని కొచ్చినంత మాత్రాన పట్నపు వేషాలు వేయాలనుకట్రా? ఏమిటి మాట్లాడవ్?" ఏం మాట్లాడాలో తోచలేదు రామ్మూర్తికి.

జానకే జవాబిచ్చింది "ఏవిటత్తయ్యా అలా అంటున్నారు? నేనేదో తప్పు చేసినట్లు మాట్లాడ్తున్నారు."

"నీకు తప్పు కాకపోవచ్చమ్మాయ్! మాకు తప్పే. ఈ వూరినిండా మా బంధుజనం దండిగా వున్నారు. చూస్తే ఏమనుకుంటారు? మా పరువేం కాను?"

"అంత పరువు తక్కువ పనేం వుంది ఇందులో? ఇది పంజాబీవాళ్ళ డ్రస్సు. వాళ్ళు మన చీర కట్టుకోవటం లేదూ? అలాగే మనం వాళ్ళ డ్రస్సు వేసుకుంటే తప్పేం?"

"శుభ్రంగా చీర కట్టుకోకుండా, ఆ డ్రస్సు లెందుకేసుకోవాలి? రేపు ఇంగ్లండు వెళితే, ఆ దొరసానుల్లాగా జుట్టు కత్తిరించుకొని, గౌను తొడుక్కొని తిరుగుతావా?" జానకి యేడుపెత్తుకుంది. రామ్మూర్తికి యిద్దర్నీ ఎలా సర్దాలో తెలీటం లేదు. అలా వూరుకునే సరికి యిద్దరికీ లోకువై పోయాడు.

"చూస్తారేవండీ? మీరేగా ఇది సెలెక్ట్ చేసింది. చెప్పండి, అంత వెకిలిగా వుందా? చీర కట్టి జాకెట్ వేసుకుంటే కాస్త పొట్టయినా కనబడుతుంది. ఇందులో అదీ లేదు. ఆవిడ అన్నిమాటంటూంటే వూర్కొని కూర్చుంటారేం?"

తల్లి అందుకుంది "విను నాయనా విను. నేర్పిస్తోంది మీ ఆవిడ. ఊరికనే కూర్చోక నాతో అట తగూలాడు. పెద్దదాన్ని నేనింకా బ్రతికే వున్నానని యేమయినా గుర్తుందా నీకు? నాతో వొక్కమాటయినా చెప్పకుండా గుట్టుచప్పుడు కాకుండా పెళ్ళాన్ని వెంటబెట్టుకొని యివన్నీ కొనిచ్చావే? ఎంత మారిపోయావురా? ఇంతలో పట్నవాసపుగాలి ఎంత వంటబట్టింది?"

రామ్మూర్తి బిక్క మొహం వేశాడు. తల్లికి చెప్పకుండా కొన్నందుకు నిజంగానే గిల్టీగా ఫీలయ్యాడు.



చినికి చినికి గాలివాన అయింది. జానకి భోరుమని యేడుస్తూ గదిలో కెళ్ళి తలుపేసుకుంది.

చేసేది లేక రామ్మూర్తి వొంటరిగా ఫ్రెండింటికి బయలు దేరాడు.

* * *

వారం రోజులగ్గాని యింట్లో వాతావరణం మామూలుకు రాలేదు; జానకి ప్రసన్నం కాలేదు.

కాని యేం లాభం? ఇంకో వారానికి మళ్ళీ మొదలు.

తెల్లవారి ఏడు గంటలకు జానకి బెడ్‌రూంలోంచి నైట్ గౌను వేసుకొని బయటికొచ్చింది.

"మళ్ళీ మొదలెట్టావూ యీ షోకులు?" కసీమని అంది పార్వతమ్మ.

"నా యిష్టం. మా ఆయన వేసుకోమన్నారు. నేను వేసుకుంటాను" పొగరుగా జవాబిస్తూ వంటయింట్లోకి నడిచింది జానకి.

"విన్నావుట్రా ఆ జవాబు. నేనంటే ఎంత నిర్లక్ష్యమో చూశావా?" ఏడుపు లంకించుకుంది పార్వతమ్మ. భయపడుతూనే సర్దిచెప్పాడు రామ్మూర్తి. "పోనీ లేమ్మా! ఏదో చిన్నపిల్ల సరదా పడుతోంది. అదీ యింట్లోనే కదా! బయటకెక్కడికీ వేసుకెళ్ళదు. నాలుగు రోజులు వేసుకుంటే మోజు తీరి తనే మానేస్తుంది."

కళ్ళనీళ్ళు వొత్తుకుంటూ వెళ్ళిపోయింది. ఓ నాలుగు రోజులు కొడుకుతో మాట్లాడ్డం మానేసింది.

* * *

ఓ రోజు సాయంత్రం బ్యాంకు నుంచి రామ్మూర్తి యింటికి వచ్చేసరికి అత్తా కోడళ్ళ మొహాలు ఏడ్చినట్లు ఉబ్బి వున్నాయి.

సాహితీ క్విజ్

1. ఆంధ్రుల చరిత్రలో ఏ శతాబ్దం "స్వర్ణయుగం"గా ప్రసిద్ధి
2. శ్రీనాథుడు కాశీఖండములో, భీమఖండములో ఎక్కువగా ప్రశంసించిన రాజు
3. "పండితరాయల పంచామృతము" వ్రాసినది
4. శ్రీనాథుని నైషధాన్ని కృతిగా పొందినది
5. హాస్య వ్యంగ్య వ్యాసాల తొలుత కృష్ణాపత్రికలో "నడగళ్ళు" పేరిట వ్రాసింది
6. అక్షౌహిణి-అంటే ప్రాచీన భారత సైన్యపు లెక్కలప్రకారం ఎన్ని ఏనుగులుండాలి
7. "ఋగ్వేది" వ్రాసిన "ఆంధ్రా షెల్లీ" ఎవరు ?
8. "శృంగార శ్రీనాథము" వ్రాసినది
9. "చివరికి మిగిలేది" నవలలో ప్రధాన పాత్ర పేరేమిటి ?
10. "శిల్పకర్మనము" అనే ప్రసిద్ధ గ్రంథం రచించిన "కళాప్రపూర్ణ" బిరుదాంకితా చార్యుడు.

జవాబులు

1. పదహారవ శతాబ్దం
2. ఉదయగిరి
3. ఆచంట పార్థసారథి
4. ఆంధ్ర సంగీతశాస్త్రము
5. రాచకొండ విశ్వనాథశాస్త్రి
6. 21,870 (రథం, మనుష్యులు, గుర్రాలు, ఏనుగు)
7. దేవులపల్లి కృష్ణశాస్త్రి
8. (శ్రీ) శ్రీనాథ విజయరాయలు
9. బుచ్చిబాబు
10. రాయప్రోలు సుబ్బారావు బుచ్చయ్య

ఏదో జరిగిందని గ్రహించాడు. ఎవర్ని ఎలా వంకరించాలో. ఏం మాట్లాడ్తే తుఫాను మొదలవుతుందోనని రామ్మూర్తికి టెర్రర్‌గా వుంది.

చివరకు కాఫీయిస్తూ. తల్లే చెప్పింది."సాయంత్రం మా పిన మావగారి కొడుకు పురుషోత్తం బావగారు మన యిల్లు వెతుక్కుంటూ మరీ వచ్చారు. పాపం దెబ్బయ్యేళ్ళయినా వుంటాయి. ఆయన ముందు యీ గౌన్లో రావద్దమ్మా. చీరకట్టుకువిరా అంటే వినకుండా అలాగే వచ్చింది. అమ్మాయి వున్నంత సేపూ బావగారు తలయినా యెత్తలేదు. వెంటనే వెళ్ళిపోయాడు. ఈ వరసన బంధువుల్లో మన పేరు చెడిపోతుందబ్బాయ్! ఎవరూ మన యిళ్ళకు రారు. ఆ తర్వాత నీ యిష్టం. డబ్బుంటే చాలదు. కొన్నిసార్లు 'మంది' బలమూ కావల్సి వుంటుంది."

భార్య వెర్షన్ వినటానికి గదిలోకి వెళ్ళాడు.

ఎంతో బుజ్జగించిన మీదట చెప్పింది.

"ఆయన వున్నట్లు నాకు తెలీదు. మగ గొంతు విని ముందు గదిలో కొచ్చాను. అసలు అంత ముసలాయన అనీ అనుకోలేదు. ఎలాగూ వచ్చానుకదా, ఆ తర్వా తెందుకు చీర మార్చుకోవటం అని అన్నాను—అంతే. దానికే నన్ను మొండి అంటూ ఎన్నేసి మాటలన్నది మీ అమ్మ. పైగా ఆయనేం నన్ను చూసిన వెంటనే ఏంవెళ్ళిపోలేదు. ఇల్లుకనుక్కోవటంలోనే ఆలస్యమయిపోయింది. ఇంకోసారి వస్తానంటూ వెళ్ళాడు. ఉన్నవీ లేనివీ కలిపించి గోరంతలు కొండంతలు చేస్తోంది మీ అమ్మ."

అడకత్తెరలో పోక చెక్కలా వుంది రామ్మూర్తి పరిస్థితి.

* * *

రానురాను యింట్లో శాంతి బొత్తిగా కరువయింది. రామ్మూర్తికి ఇంటికి రావాలంటేనే భయంగా వుంటోంది అతనలా సతమతమవుతుండగా ఒకరోజు బ్యాంకు కొచ్చాడు గుర్నాథం.

రామ్మూర్తి. గుర్నాథాలు కాలేజీలో క్లాస్‌మేట్సు.

రామ్మూర్తి. జానకిల ప్రేమాయణం రోజుల్లో కూడా గుర్నాథం వుడతాభక్తిగా సహాయం చేసేవాడు. ప్రతిఫలంగా వధో పరకో కూడా ముట్టేది—అది వేరే సంగతి.

తన గోడంతా గుర్నాథం దగ్గర వెళ్ళబోసుకున్నాడు రామ్మూర్తి. అంతా విని తేలిగ్గా కొట్టి పారేశాడు గుర్నాథం.

"ఏవిటి గురూ ! ఇంత చిన్న విషయానికి కొంప మునిగినట్లు అంత దిగులు పడుతున్నావు ఇంతా సంగతేవిటనుకున్నావు వడ్ల గింజలో బియ్యపుగింజ. దీన్నే తరాల అంతరం- అంటే జనరేషన్ గేప్ అంటారు. మీ అమ్మకు నచ్చదు కనుక జానకిని మానేయమను."

"ఎలా గురూ ! 'ఇంత చిన్న సరదాలక్కూడా నోచుకోలేదు. నేనేమయినా నగలడిగానా. నాణ్యాలడిగానా' అని యేడుస్తుంటే యేం చెప్పను ?".

"పాయింటే మరి. మీ అమ్మను వొప్పించటానికి ప్రై చెయ్."

"ఎలా గురూ! 'ఇన్నాళ్ళు లేని షోకులు యిప్పుడెందుకు! మన వూళ్ళో అయితే వేసుకునేదా!' అని అరుస్తుంటే ఎలా చెప్పను ?"

"అదీ పాయింటే" సాలోచనగా అన్నాడు "కేసు సీరియస్సే !"

అంతా విని రామ్మూర్తితో యింటికి రావడానికి మొహమాట పడ్డాడు.

రామ్మూర్తి మరీ బలవంతం చేశాక వచ్చాడు.

అత్తా కోడళ్ళిద్దరూ అప్యాయంగా పలుకరించారు. ఎన్నో కబుర్లు చెప్పారు. భోజనానికుండవలసిందేనని బలవంతం చేశారు రామ్మూర్తి స్నానానికి. పార్వతమ్మ వంటింట్లోకి నడిచారు.

రామ్మూర్తి స్నానం పూజా ముగించుకొని వచ్చేసరికి జానకి వంట యింట్లో వుంది. పార్వతమ్మ గుర్నాథంతో కబుర్లు చెప్తోంది.

గుర్నాథం తల చేతుల్తో పట్టుకుని కూర్చునున్నాడు.

అతని పోజ్ చూట్టంతోనే రామ్మూర్తికి అర్థమయింది. అత్తాకోడళ్ళిద్దరూ వేరు వేరుగా తమ సోది వెళ్ళబోసుకున్నారని. భోంచేసి పోతూ, సాగనంపి రోడ్డు మీదికి వచ్చిన రామూర్తితో అన్నాడు! "ఏంటో గురూ! పెళ్ళంటే భయంగా వుంది. అందుకే యీ కాలంలో వేరు కాపరాలని యేడ్చేది ఆడవాళ్ళు. నన్నడిగితే అదే హాయంటాను."

"ఎలా గురూ! మా అమ్మకు నేనొక్కడినే సుపుత్రుణ్ణి. ఏదో అయిన మా అమ్మ యెక్కడికి పోతుంది చెప్పు."

"పాయింటే! అసలు మా అమ్మ'సంగతేవిటి! ప్రతికోడలూ అలా వేరుగా వుండాలనుకుంటే ఎలా కుదుర్తుంది?"

"పాయింటే!" వొప్పుకున్నాడు రామ్మూర్తి.

* * *

ఇంకో ఆర్నెల్లు గడిచిపోయాయ్.

ఒక రోజు భయపడుతూ, సంకోచిస్తూ బ్యాంకుకొచ్చాడు గుర్నాథం. అడగలేక అడగలేక అడిగాడు ఇంట్లో పరిస్థితి ఎలా వుందని.

నిట్టూర్చాడు రామ్మూర్తి. "చూస్తే తప్ప నమ్మవు. నేను చెప్పి లాభం లేదు. ఇంటికి పద."

రానని మొండికేశాడు. అంతకంటే మొండిగా పట్టుపట్టి ఇంటికి లాక్కెళ్ళాడు గురా దాన్ని రామ్మూర్తి.

వీళ్ళిద్దరికీ బిల్డింగ్ గేట్ దగ్గరే ఎదురయ్యారు అత్తాకోడళ్ళు. ఇద్దరి చేతుల్లోనూ ప్యాకెట్లున్నాయ్. ఇద్దరూ నవ్వుతూ కబుర్లు చెప్పుకుంటూ వస్తున్నారు.

తన కళ్ళను తాను నమ్మలేకపోయాడు గుర్నాథం.

ఇద్దరూ ఆప్యాయంగా పలుకరించారు.

"షాపింగ్ చేసి వస్తున్నారా? ఏం కొన్నారేం?" అడిగాడు.

"ఏం వుంది నాయనా? పెద్ద వస్తువులేం కాదు. అమ్మాయి ముచ్చటపడుతున్నదని ఒక మాక్సీ, ఒక కఫ్తాను కొనిచ్చాను. ఆ పేర్లు నేర్చుకోటానికే నాకు గంట పట్టింది."

నోరు తెరిచాడు. ఈ సారి తన చెవులను కూడా నమ్మలేక పోయాడు. చేతి మీద గిల్లి చూసుకున్నాడు.

అర్థం చేసుకుంది పార్వతమ్మ. నవ్వుతూ అంది: "అమ్మాయి వొట్టి మనిషి కాదు. వాళ్ళ కోరికలన్నీ తీరకపోతే నా మనవడికి చెవి నొప్పొస్తుంది. ఆ పాపం నాకెందుకు? అయినా పెద్దవాళ్ళం మేముండేది చిన్నపిల్లల ముచ్చట్లు తీర్చడానికేగా!"

ఎవరూ లేనపుడు రామ్మూర్తితో అన్నాడు: "ఏంటి గురూ ఈ వింత? పుట్టని ఆ వెధవ నీ ప్రాబ్లమ్స్ తీర్చేశాడు."

చప్పరించాడు రామ్మూర్తి. "వాడు తీర్చేదేంటోయ్? నేనే సాల్వ్ చేసుకున్నాను."

"ఎలా?" కొత్త సంగతి విని యింకా ఆశ్చర్యపోయాడు.

"ఒక రోజు నేను బ్యాంకు నుంచి వస్తూంటే ఆటో రిక్షా క్రింద పడి చిన్న ఆక్సిడెంట్ అయింది. కాలు ఫ్రాక్చర్ కూడా అయింది. అది విని ఇద్దరూ గాభరా పడ్డారట. జానకి నైట్‌గౌనులో వుందట. అదేలేనాయనా హౌస్‌కోట్! ఏ పేరయితేనేం రెండూ ఒకటే. హాస్పిటల్‌కి రావడానికి చీర కట్టుకోబోతుంటే అమ్మ తిట్టిందట. ఆ డ్రెస్ బాగానే వుంది. ఇప్పుడు చీర అక్కర్లేదని తొందరచేసి ఇద్దరూ వున్న వళంగా పరిగెత్తారు. అప్పటి నుంచి ఇద్దరి మధ్యా వున్న అడ్డుతెరలు తొలగిపోయాయి. రాత్రింబవళ్ళు ఒకరి కొకరు తోడుగా నన్ను కనిపెట్టుకునివున్నారు.

'ఇహ పొట్ట పెరిగితే ఆ పంజాబీ డ్రెస్సులు చటవు. అప్పుడప్పుడూ వేసుకో' అని నేనంటే. 'ఏం పర్వాలేదు. కూతురికిద్దాం లెండి. అత్తగారికి అవన్నీ నచ్చనప్పుడు ఆవిడ మనసు నొప్పించడం దేనికి! మీ కంత సరదా అయితే గదిలో వేసుకుని చూసిస్తాలెండి' అంటుంది. ఇద్దరికీ వొద్దిక తెగ జాస్తయింది. అందులో జానకి ఇప్పుడు మరీ అపురూప మయింది అమ్మకు."

"మరి స్లీవ్‌లెస్ బ్లవుజ్ సంగతి?" చిట్కాలన్నీ నేర్చుకోదలుచుకున్నాడు గుర్నాథం.

"అదొక్కటే నాకెప్పుడూ యే చిక్కూ తెచ్చిపెట్టనిది. చీర నిండుగా కప్పుకొని వస్తే, అమ్మ మురిసిపోయేది బయటికెళ్ళి చీర కొంగు తీసేసేది. అది మాత్రం అప్పుడూ, యిప్పుడూ కూడా అలాగే వుంది."

"నిజం గురూ, అందుకే అన్నారు- ఔనంటే కాదనిలే. కాదంటే ఔననిలే. ఆడవారి మాటలకూ అర్థాలే వేరులే" పాడాడు. ఇద్దరూ హాయిగా నవ్వుకున్నారు.

తలనొప్పి లెన్నెన్నో

చికిత్స ఒకటి!

అనాసిన్

దీన్ని బాధనివారణశక్తి ఎక్కువగా ఉంది

వెంటనే ఉపశమనం యివ్వడం కోసం అనాసిన్‌లో, ప్రపంచమంతటా డాక్టర్లు ఎక్కువగా సిఫార్సు చేసే బాధానివారక ఔషధాలు మరింత ఎక్కువగా ఉన్నాయి.

తలనొప్పి, జలుబు, పడిశెం, ఫ్లూ, నడుం నొప్పి, కండరాల నొప్పి, పంటి నొప్పి, వీటికోసం చాలా బాగా పనిచేస్తుంది.

కేవలం అనాసిన్ పైనే విశ్వాసం ఉంచండి.

ఇప్పుడు సురక్షితమైన ఫాయిల్ ప్యాకింగ్‌లో.

శక్తివంతమైన మరియు విశ్వసనీయమైన
మేనర్స్
అనాసిన్*

భారతదేశపు ఎక్కువ జనప్రియమైన నొప్పి నివారించే ఔషధం.

* Licensed user of T M Geoffrey Manners & Co.Ltd GM-2-83 TL